కస్తూరిబా గాంధీ పాఠశాలకు
వంట సామగ్రి, ఆట వస్తువులు వితరణ

విశాలాంధ్ర-ఆనందపురం : మండలంలో నేలతేరులోని గల కస్తూర్బా గాంధీ పాఠశాలకు విశాఖపట్నం వాల్తేర్ రౌండ్ టేబుల్ ఎన్జీవోస్ బృందం వంట సామాగ్రి గ్యాస్ స్టవ్, విద్యార్థులకు ఆట వస్తువులు అందజేశారు.విద్యార్థులు విద్య తో పాటు క్రీడల్లో రాణించడానికి క్రీడా సామాగ్రి ఎంత ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు క్రీడా సామాగ్రిని ఉపయోగించుకొని క్రీడల్లో మరింత రాణించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ బృందం అంకిత్ ,విజయ్ కస్తూర్బా గాంధీ ప్రత్యేక అధికారి చంద్రకళ పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనపై ప్రచార ఆందోళనలు

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు

విశాలాంధ్ర-విశాఖ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 14 నుండి 30 వరకు ఇంటింటా ప్రచారం నిర్వహించనునట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు తెలిపారు. తగరపువలస సిపిఐ కార్యాలయం జి ఆర్ భవనంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతోన్మాద విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని అన్నారు. బీజేపీ, వైసీపీ రెండూ అధికారంలోకి రాగానే వాగ్దానాలను విస్మరించాయని అన్నారు. విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వనరుల విషయంలో కేంద్రం ద్రోహాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ ఉక్కు, పోలవరం, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రాజధాని నిర్మాణం, వెనకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకపోవడం వంటి ప్రధాన అంశాలను ప్రజలకు కరపత్రాల ద్వారా వివరిస్తామన్నారు. ముఖ్యమైన కూడలిలో సభలు నిర్వహిస్తామన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరించే ప్రయత్నాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ ప్రాజెక్టుగా ఉన్న పోలవరం నిర్మాణం, నిర్వాసితులకు పునరావాసం, నష్టపరిహారం కోసం నిధులివ్వకపోవడం దారుణమని, వీటిని ప్రశ్నించేందుకు వైసీపీ ధైర్యం చేయడం లేదని దుయ్యబట్టారు. ప్రాంతీయ పార్టీలైన వైసీపీ, తెలుగుదేశం, జనసేన పార్టీలు బిజెపి విధానాలపై నోరెత్తకవడం దురదృష్టకరమన్నారు. తగరపువలసలో ఆర్టీసీ క్యాంప్లెక్స్ నిర్మాణంతో పాటు అన్ని బస్సులు ఊరిలో నుండి రాకపోకలు సాగించాలని డిమాండ్ చేశారు. గోస్తనీ నదిపై ఎరుసుపేట, చిట్టివలస మధ్యన కాజ్ వే నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతు బజార్ నిర్మాణం పనులు వేగవంతం చెయ్యాలని డిమాండ్ చేశారు. విశాఖలో రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం, నగరంలో గాజువాక, మద్దిలపాలెం, హనుమంతువాక, పి ఎం పాలెం లలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలు, కె జి హెచ్, విమ్స్ లకు తగినన్ని నిధులు ఇచ్చి బలోపేతం చెయ్యాలని డిమాండ్ చేశారు.

కామ్రేడ్ సిఆర్ కి ఘన నివాళులు

కమ్యూనిస్టు అగ్ర నాయకుడు, భారత స్వాతంత్ర సంగ్రామ యోధుడు, సామ్యవాది, వీర తెలంగాణా పోరాటంలో అగ్రభాగాన నిలబడి విజయవంతం చేసిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరవు 29వ వర్ధంతి సందర్భంగా సిపిఐ శ్రేణులు నివాళులర్పించారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకుడు అల్లు బాబురావు, కానూరి రాంబాబు, నూలు ఆదినారాయణ, మోర అప్పలరాజు, కానూరి రాహుల్, మావూరి వీర్రాజు, మామిడి సన్యాసిరావు, అల్లం గోవిందరావు, మాదాబత్తుల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

కా॥ చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: స్వాతంత్ర సమర యోధుడు,తొలితరం కమ్యూనిస్టు, భూపోరాట యోధులు, సుదీర్ఘ కాలం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రజా ఉద్యమాల్ని నడిపించి తన ఆస్తుల్ని పేదలకు పంచిపెట్టిన అరుదైన మహోన్నతులు- కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు పిలుపునిచ్చారు. ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు గ్రహీత" - అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేదలకు భూములు పంచాలని దేశవ్యాప్తంగా భూపోరాటాలు నిర్వహించిన గొప్ప పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు అని, అందుకే పేదల గుండెల్లో చిరుస్థాయిగా నిలిచిపోయారని దొరబాబు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి అండగా నిలబడి పోరాడిన యోధుడు రాజేశ్వరరావు అని, ఈయన గొప్ప ధైర్యశాలి అని అన్నారు. మతోన్మాద శక్తులకు బుద్ధి చెప్పడానికి జన సేవాదళ్ ఏర్పాటు కార్యకర్తలకు శిక్షణ ఇప్పించారన్నారు. విపత్తు పరిస్థితుల్లో సేవ కార్యక్రమాలు నిర్వహణలో ముఖ్య భూమిక పోషించిన ఘనత చంద్ర రాజేశ్వరరావుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వియ్యాపు రాజు, కొరుబిల్లి శంకరరావు, కొండూరీ రవీంద్ర,రమణ, నారాలసెట్టి సత్యనారాయణ సామాజిక హక్కుల వేదిక నాయకులు పప్పల ఈశ్వరరావు, దొక్కరి మోహన్, జివి రావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

చందనోత్సవానికి ట్రాఫిక్ పోలీసులకు సహకరించండి

విశాలాంధ్ర -సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిజరూప దర్శనం (చందనోత్సవం) కు సంబంధించి ఎటవంటి ట్రాఫిక్ సమస్యలపై ఆదివారం గోపాలపట్నం ట్రాఫిక్ సి.ఐ అశోక్‌కుమార్, ఎస్ఐ శ్రీనివాసరావు బృందం పరిశీలించింది. గోపాలపట్నం, పాత గోశాల, సింహాచలం, పాత అడవివరం, ఘాట్ రోడ్, కొండపైన ఏవిధంగా ట్రాఫిక్ సమస్యలను నివారించాలని స్థానికుల, భక్తుల సలహా, సూచనలు తీసుకున్నారు. అదేవిధంగా వాహన చోదకులు, ఆటో సోదరులు, ఆర్టీసి వారు, భక్తులు, స్థానికులు, ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు విఘాతం కలిగించే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు.

మండలంలో జగనన్నే మా భవిష్యత్

విశాలాంధ్ర -ఆనందపురం: మండలంలో పాలవలస గ్రామ పంచాయతీ పరిధిలో భీమిలి వ్యవ సాయ మార్కెట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో రౌతు శ్రీను ఆధ్వర్యంలో గడపగడపకు జగనన్న భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు సంక్షేమ పథకాలు పనితీరు వల్ల ప్రజల నుండి మంచి అదరణ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్ట్ తో పాటు పాలవలస ఎంపిటిసి రౌతు శ్యామల వెంకటరావు, సర్పంచ్ నాగోతి అచ్చియమ్మ నరసమ్మ, గృహ సారథులు,వాలంటీర్లు పాల్గొన్నారు. అలాగే ఆనందపురం పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి అపూర్వఆదరణ లభించింది. పార్టీ శ్రేణులు జగన్ అభిమానులు విశేషంగా పాల్గొని పాదయాత్ర జరిపారు. ఈ సందర్భంగా చందక లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సంక్షేమ ఫలాలు నిరాటంకంగా సాగాలంటే వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో చందక సూరిబాబు, డి. కనకరాజు, మేడిశెట్టి రాంజీ, చందక అప్పలస్వామి, షినగం చిన రామారావు, తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో ఈస్టర్ వేడుకలు

విశాలాంధ్ర-యలమంచిలి/రూరల్ : యలమంచిలి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఈస్టర్ పర్వదినాన్ని ఆదివారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. మానవాళి కోసం సిలువలో ప్రాణత్యాగం చేసిన యేసుక్రీస్తు మూడో రోజు సమాధి నుండి సజీవంగా తిరిగి లేచిన దినాన్ని ఈస్టర్ పండుగగా క్రైస్తవులు జరుపుకుంటారని పలువురు వక్తలు తెలిపారు.ఈ సందర్భంగా యలమంచిలి సైతారుపేట రోడ్డులో ఉన్న ఆంధ్ర సెంటినరీ బాప్టిస్టు చర్చిలో చర్చ్ ఫాదర్స్ ప్రత్యేక ప్రార్థనలనంతరం ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు.క్రిస్మస్ తరువాత అంతటి ప్రాముఖ్యత ఈస్టర్ పండుగకు ఉంటుందన్నారు. ఈ పండుగను పురస్కరించుకుని క్రైస్తవులు ఆదివారం చనిపోయిన వారి కుటుంబ సభ్యుల సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించారు.

మతిస్థిమితం లేని వ్యక్తి ఆచూకీకై ఫిర్యాదు



విశాలాంధ్ర-పద్మనాభం: మండలం పోలీస్ ఇచ్చిన సమా చారం మేరకు మండలంలోని ఇసుకల పాలెం గ్రామానికి చెందిన లంకలపల్లి కూర్మారావు కుమారుడు అప్పారావు ఏప్రిల్ నాలుగో తారీఖు నుండి కనిపించడం లేదు అని కుటుంబ సభ్యులు సదురు పోలీసు వారికి ఫిర్యాదు చేసినారు. తప్పిపోయినప్పుడు తెల్లని షర్టు నల్లని హాఫ్ ప్యాంటు వస్త్రాలు ధరించి ఉన్నాడని చామన చాయ రంగును కలిగి ఉంటాడని అన్నారు.సదరు వ్యక్తికి మతిస్థిమితం లేదని అన్నారు ఆచూకీ తెలిసిన వారు పద్మనాభం పోలీస్‌స్టేషన్‌లకు సంబంధించి 9989513203 08933-223558 ఈ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

చెట్టు నుండి జారిపడి గిరిజనుడి మృతి

విశాలాంధ్ర-అరకులోయ:అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకులోయ మండలం సిరగం పంచాయితీ కప్పలగొంది గ్రామానికి చెందిన గిరిజనుడు పాడి విజయ్ కుమార్ (32) మిరియాలు చెట్టు పైనుంచి ప్రమాదవసత్తు కిందికి పడి అరకులోయ ఏరియా ఆస్పత్రిలో బంధువులు తరలించగా ప్రాథమిక చికిత్స అందించారు.అయితే విజయ్‌కుమార్ కు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్ లో తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర,ఆల్ ఇండియా కాఫీ రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకర మెట్ట సర్పంచ్ గెమ్మెలి చినబాబు మాట్లాడుతూ విజయ్ కుమార్ మిరియాలు సేకరణ కొరకు చెట్టు పైకు ఎక్కి మిరియాలు సేకరిస్తుండగా ప్రమాదవసత్తు జారిపడి వైద్యం కోసం ఆసుపత్రిలో తీసుకువెళ్లగా డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా చనిపోయారని వారన్నారు. ప్రభుత్వం తక్షణమే మిరియాలు పంట కోసే రైతులకు ప్రమాద బీమా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని మరణించిన విజయ్ కుమార్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే 5 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కాఫీ మిరియాలు సేకరించే సమయంలో అనేకమంది గిరిజనులు ప్రమాదవసత్తు మరణిస్తున్నారని అంతేకాకుండా పాము కాటుకు గురైన సందర్భాలు ఎన్నో ఉన్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాద బీమా సమా సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కిండంగి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమతి అనకాపల్లి నియోజకవర్గ అధ్యక్షులు గా కరక శేషు



విశాలాంధ్ర-కశింకోట: జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి అనకాపల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా కరక శేషుని నియమించడం జరిగింది. అనకాపల్లి విజయ రెసిడెన్సిలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు, రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి మరియు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వియ్యపు భూలోక నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు వర్కింగ్ ఇసరపు శేఖర్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుకుండు వీరేంద్ర యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి మండెం చంద్రబోస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పినుబోయిన అప్పారావు యాదవ్ చేతులమీదుగా, ఆదివారం నియామక పత్రాన్ని అందజేసి సాలువతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా, శేషు మాట్లాడుతూ, నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన, రాష్ట్ర నాయకులుకు, జిల్లా నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం లో,యాదవులకు ఏ సమస్య వచ్చిన, ఆ సమస్య పరిస్కరంచటానికి, కృషి చేస్తానన్నారు. అలాగే యాదవులు సమస్యలపై, ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళతానని అన్నారు.ఈ కార్యక్రమంలో, మాసయ్యపేట సర్పంచ్ మిస్కా రమణ, పంచదార్ల శ్రీను, కుందలు చంటి, బొట్ట నాగప్పరావు, లండ ఆ ప్పాన్న,సర్వసిద్ధి తాతారావు, వేదురు తాతారావు, వేదురి ఆదిలక్ష్మి, నాయకులు యాదవ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

87వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు..



విశాలాంధ్ర-కూర్మన్నపాలెం: గడపగడపకు జగనన్నే మా భవిష్యత్తు మూడోరోజు 87వ వైసీపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఎరుకల వీధి సచివాలయం కోడ్ నెంబర్(21086377) పరిధిలో గల తెలుకుల వీధి ఇంటింటికి జగనన్నే మా నమ్మకం కార్యక్రమం జరిగింది. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదేశాల మేరకు గాజువాక వైసీపి ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి సూచనలతో జరిగిన కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమ పథకాలు అమలుచేస్తూ పేదల మన్ననలు పొందుతున్నారని, ఈ సంక్షేమ పథకాలు అమలు ఓర్వలేని ఎల్లోమీడియా, చంద్రబాబు తదితరులు ఎన్నో కుట్రలో దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా 87 కాలింగ్ వీధిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ప్రజలు ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొని హారతులు పట్టారన్నారు. కార్యక్రమంలో ,వైఎస్ఆర్ సీపీ నాయకులు జిల్లా కార్యదర్శిలు ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవిందా, ముద్దపు దామోదర్, ఎన్నేటి రమణ, సిహెచ్ వి రమణ, సచివాలయం కన్వీనర్స్ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు,ఆడారి శ్రీను, ద్వారపూడి రామారెడ్డి, ముద్దపు హరీష్, సారి పిల్లి గణపతి, సిహెచ్ గంగరాజు, గెద్దాడ నాగరాజు, సార్ పిల్లి పార్వతి, గృహ సారధులు ప్రగడ గోవిందరాజులు తదితర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం

చిలకలగెడ్డ లో గిరిజనేతరుల కబ్జా..
రాత్రి కి రాత్రే పక్క ఇంటి నిర్మాణం..
అధికారుల ఆదేశాలు భేఖాతారు

విశాలాంధ్ర-అనంతగిరి:చిలకలగెడ్డ పంచాయతీలో గిరిజనేతరుల హవా కొనసాగుతుంది. ఈ పంచాయతీ పక్క గిరిజన పంచాయతీ అయినప్పటికీ పంచాయతీ కేంద్రంలో మాత్రం అధికంగా గిరిజనేతరులు ఉన్నారు. వీరంతా ప్రభుత్వ భూములను తమకు ఇష్టం వచ్చినట్లు గా కబ్జా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. స్థానికి రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నప్పటికి ఆదేశాలు ఇస్తున్నప్పటికి వాటిని బేఖాతరు చేస్తూ పక్క ఇళ్ల నిర్మాణం చేయటం తో పాటు గ్రామ కంఠం భూములను క్రయ విక్రయాలు జరుపుతున్న విషయం బహిరంగ రహస్యమని చెప్పాలి. ఇటీవలే గిరిజనేతరులు పక్క ఇల్లు నిర్మించేందుకు ప్రయత్నం చేయగా నిర్మాణం నిలిపివేయాలని విఆర్వో, కార్యదర్శి, సర్పంచ్ తదితరులు అదేశించినప్పటికి భేఖాతారు చేస్తూ గిరిజనేతరులు రాత్రికి రాత్రే ఇంటి నిర్మాణం పూర్తి చేశారు. నిశిరాత్రి వేళలో 1/70 చట్టాన్ని ఉల్లంగిచి నిర్మించిన భవనాన్ని కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చిలకలగెడ్డ లో జరుగుతున్న గిరిజనేతరుల దందాకు అడ్డుకట్ట వేయాలని స్థానిక గిరిజనులు కోరుతున్నారు.

ఇంటింటా జగనన్నే మా భవిష్యత్

విశాలాంధ్ర-పరవాద: ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు వైసీపీ చేపట్టిన జగనన్నే మా భవిష్యత్ జగనన్నే మా నమ్మకం కార్యక్రమం గ్రామాల్లో జోరుగా కొనసాగుతోంది. ఈనేపధ్యంలో సోమవారం పరవాడ, వెన్నెలపాలెం గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. గృహసారధులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆయా ప్రాంతాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలను అదికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి, ఎంపీటీసీ పైల శ్రీనివాసరావు, వెన్నెల అరునకుమారి, సర్పంచులు సిరిపురపు అప్పలనాయుడు, వెన్నెల అప్పారావు, స్తానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

దర్జీలు ఐకమత్యంగా ఉండాలి

విశాలాంధ్ర -యలమంచిలి: దర్జీలంతా దర్జాగా ఉండా లంటే తమ వృత్తి పట్ల అంకితభావం, క్రమశిక్షణతో పాటుగా అందరూ ఐకమత్యంగా ఉండాలని పట్టణంలో ఆదివారం పి.వి.కాంప్లెక్స్ లో జరిగిన టైలర్స్ కోపరేటివ్ సొసైటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉత్తరాంధ్ర టైలర్స్ వేదికవ్యవస్థాపకులు అతికినశెట్టి సత్యనారాయణ అన్నారు.ఈ సమావేశానికి అధ్యక్షతన వహించిన వియ్యపు సత్తిబాబు మాట్లాడుతూ దర్జీలంతా పొదుపును అలవాటు చేసుకోవాలని అలాగే తమరిలో ఏ ఒక్కరికి కష్టం వచ్చిన ఒకరికొకరు సహాయపడాలన్నారు. అనంతరం సీనియర్ దర్జీలైన రైవాడ శంకర రావు,గొట్టేడ గణపతి,ఆవుపాటి త్రినాథరావులకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కారుకొండ భద్రరావు, డి.సూరిబాబు, వై.సత్యనారాయణ, కె.సత్యనారాయణ, జి.అప్పారావు, వి.విజయ పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శ్రీ నూకాంబికా ఆలయం



విశాలాంధ్ర-అనకాపల్లి: ఉత్తరాంధ్ర ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవం భాగంగా మూడవ ఆదివారం సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలు ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్ లో ఉన్న భక్తులకు మజ్జిగ, త్రాగునీర పంపిణీ చేశారు, బాలింతలకు ఆలయం వద్ద పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేకంగా ఒక గది తయారు చేశారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు త్రాగునీరు మజ్జిగను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్ సుజాత, ఆలయ ఈవో బందారు ప్రసాద్, భక్తులు, పట్టణ సీఐ దాడి మోహన్ రావు, ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తుఏర్పాటు చేశారు.

కేటిబి కళాక్షేత్రం ప్రారంభించిన మాజీ మంత్రి ముత్తంశెట్టి

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ కాకిని నగర్ జంక్షన్ లో నావెల్ డాక్ యార్డ్ ఉద్యోగులు సొంత నిధులతో వారి కోసం ఒక నూతన సామాజిక భవనం నిర్మాణం చేపట్టుకోవడం జరిగింది నేవల్ డాక్ యార్డ్ (కేటిబి) అసోసియేషన్ వారు భవనం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో బాగంగా అవంతి మాట్లాడుతూ 2018 వ సం లో ఈ భవనం నిర్మాణం కి శ్రీకారం చుట్టి నేటితో విశాఖ సిటీ లో తమకంటూ ప్రత్యేకంగా నోవెల్ డాక్ యార్డ్ ఉద్యోగులు అంతా సమిష్టి గా తమ సొంత నిధులు తో సామాజిక భవనం నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ఇదంతా వీరందరి సమిష్టి కృషి ఫలితం అని సమావేశాలకు శుభకార్యాలకు ఈ భవనం సౌకర్యవంతంగా ఉంటుంది కనుక మీరు శ్రీకారం చుట్టిన ఈ గొప్ప పని భవిష్యత్ తరాలకు స్ఫూర్తి నిస్తుందని నావంతు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ముందుంటానని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ దర్మశ్రీ గార - విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు , పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు , డాక్ యార్డ్ ఉద్యోగుల సంఘం అద్యుక్షులు గంట్ల శ్రీనుబాబు కార్యదర్శులు బత్తుల, భాస్కర్ రావు , కార్యాచరణ సభ్యులు పాల్గొన్నారులి

సీపీఐ నేత కా॥చంద్ర రాజేశ్వరరావు కు ఘన నివాళి

విశాలాంధ్ర-గాజువాక : భారత కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ చంద్ర రాజేశ్వరరావుకు పార్టీ ఘన నివాళులు అర్పించింది. స్థానిక సన్యాసిరావు భవన్ లో ఆదివారం సంతాప సభ ఏర్పాటు చేశారు. నాయకుడు యేల్లేటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభకు సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ జె స్టాలిన్ ముఖ్య అతిథిగా హాజరై చంద్ర రాజేశ్వరరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్టాలిన్ మాట్లాడుతూ సీపీఐ పార్టీ కి సుదీర్ఘ కాలం పాటు జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు. ప్రజల హక్కులు, రైతుల పక్షాన అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు. గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రామిక, రైతు సమస్యలపై చంద్ర రాజేశ్వరరావు నిరంతరం పోరు సాగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పల్లె టి పోలయ్య, జి.ఆనంద్, కె.అచ్యుత రావు, కే. పోతన్న , సోమేష్ , కే.మాధవరావు, కృష్ణ, గెద్దన్న , హాసన్ , వై .దేముల్లు తదితరులు పాల్గొన్నారు.

కత్తితో దాడి : ఒకనికి గాయాలు

విశాలాంధ్ర-ఆనందపురం : ఆనందపురం మండలం గంభీరం పంచాయితీ బోయపాలెం జంక్షన్ వద్ద మటన్ షాప్ లో పనిచేస్తున్న వ్యక్తి కత్తితో దాడి చేయగా ఒకరు గాయపడ్డారు మటన్ షాపు లో పనిచేస్తున్న రెహమాన్ (33) స్థానికంగా ఉన్న తిరుపతి(23) అనే వ్యక్తి తో సరదాగా మాట్లాడుతుండేవారు ఈ క్రమంలో ఆదివారం రెహమాన్ ను ఎగతాళిగా మాట్లాడడంతో కోపం వచ్చి తిరుపతి మెడపై కత్తితో గాయపరిచాడు ఈ మేరకు తిరుపతికి తీవ్ర రక్తస్రావమైనది. చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు.

ప్రమాదకరంగా రోడ్డు అంచులు..

- నిర్వహణ పనులు చేపట్టని అధికారులు
- ప్రమాదాల బారిన వాహనదారులు

విశాలాంధ్ర-పాడేరు: అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు నుంచి పెద బయలు, ముంచింగిపుట్టు మీదుగా జోలపుట్టు వరకు సుమారు 70 కిలోమీటర్ల తారు రోడ్డు ఉంది. రోడ్డు వేసేటప్పుడు రహదారికి ఇరువైపులా రోడ్డు బాగా ఎత్తుగా ఉన్నచోట అంచుల వద్ద రాతిపేర్పు చేసి, మట్టి పోసి రోలింగ్ చేయాలి. వర్షపునీరు రహదారులపై నుంచి ప్రవహించకుండా తగిన చర్యలు చేపట్టాలి. కానీ రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్లు, అధికారులు వీటి గురించి పెద్దగా పట్టించుకోరన్న ఆరోపణలు ఉన్నాయి. ముంచింగిపుట్టు మండల కేంద్రంలో ప్రతి శనివారం, పెదబయలు మండల కేంద్రంలో ప్రతి సోమవారం, పాడేరు మండలం సంతబయలులో ప్రతి గురువారం నిర్వహించే వారపు సంతలకు వ్యాపారులు, వినియోగదారులు అధిక సంఖ్యలో అదే రహదారిలో రాకపోకలు సాగిస్తుంటారు. అంతేకాకుండా ముంచింగిపుట్టు, పెదబయలు మండలాలకు చెందిన ప్రజలు జిల్లా కేంద్రానికి ఆయా పనుల నిమిత్తం నిత్యం వచ్చి వెళుతుంటారు. పాడేరు నుండి వెళ్లే చింతలవీధి, గబ్బంగి, గుత్తులపుట్టు, మఠం తదితర ప్రాంతాల్లో రహదారులకు రెండు వైపులా అంచులు వర్షపు నీటితో కోతకు గురై గోతులు ఏర్పడ్డాయి. దీంతో ఏమాత్రం అజాగ్రత్తగా వాహనం నడిపినా ప్రమాదానికి గురికాక తప్పదు. రాత్రిపూట ప్రయాణాలు మరింత ఇబ్బందికరంగా ఉంటుంది. ప్రతి సంవత్సరం వర్షాలకు మట్టి క్రమంగా కొట్టుకుపోతూ ప్రమాదకరంగా పరిణమిస్తోంది. వర్షాలు పడ్డప్పుడల్లా వాహనాల రాకపోకలకు మరింత ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎదురెదురుగా వస్తున్న వాహనాలు తప్పుకునే సమయంలో తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని వాహన చోదకులు చెబుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా స్పందించి కోతకు గురైన రోడ్డు అంచుల వద్ద రాతిపేర్పు చేపట్టి, మట్టి పోసి రోలింగ్ పనులు చేపట్టాలని పాడేరు, పెదబయలు, ముంచింగిపుట్టు మండలాల ఆయా పంచాయితీల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పాడేరు మండలం చింతలవీధి వద్ద కోతకు గురైన రోడ్డు అంచులు,

అక్రమ మట్టి తవ్వకాలు...

గుట్టుచప్పుడు కాకుండా
రాత్రి వేళల్లో రవాణా

విశాలాంధ్ర-యస్. రాయవరం: మండలంలో సర్వసిద్ధి గ్రామం సమీపంలో పేటసూదిపురం రెవెన్యూ పరిధిలోని పెద్ద చెరువు లో మట్టిని కొందరు అక్రమార్కులు అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నారు. శనివారం రాత్రి గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపి రవాణా చేయడం జరిగింది. రాత్రి సమయంలో మట్టి తవ్వకాలు ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసులకు తెలియకుండా రవాణా చేస్తున్నారు. అయితే మట్టి తవ్వకాలపై అధికారులు పట్టించు కోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ మట్టి తవ్వకాలు

రవాణా కోసం గట్టు ను తవ్విన దృశ్యం

రవాణా కు అనువుగా జెసిబితో నిబంధనలకు విరుద్ధంగా చెరువు గట్టును కొంత మేర తవ్వడం జరిగింది. ఈ మట్టి రవాణాకు సుమారు పది ట్రాక్టర్ల తిరుగునట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ మట్టి తవ్వకాలు పై యస్. రాయవరం ఇరిగేషన్ ఎఈ చిన్నారావు ను వివరణ కోరగా మట్టి రవాణా కు అనుమతి లేదని దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

చెరువులో మట్టి తవ్వకాలు జరిపిన ప్రదేశం

కొత్తూరులో ఆటో బోల్తా

ఆరుగురికి గాయాలు, ఒకరు మృతి

విశాలాంధ్ర-జి.మాడుగుల: మండలం కొత్తూరులో ఆటో బోల్తా పడిన ఘటనలో ఆరుగురికి గాయాలు కాగా అందులో ఒకరు మృతి చెందారు. ఎస్సై శ్రీనివాసరావు అందించిన వివరాలు ప్రకారం జి.మాడుగుల పంచాయతీ వైబి గొందూరు గ్రామానికి చెందిన పలువురు కె.కోడాపల్లి గ్రామంలో జరిగే ఓ శుభకార్యానికి శనివారం మధ్యాహ్నం బయలుదేరారు. మార్గమధ్యంలో కొత్తూరు గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి పక్కనున్న కల్వర్టును ఢీ కొట్టి లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఆరు మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని జి.మాడుగుల పిహెచ్సి కి తరలించి అక్కడ నుంచి పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. పరిస్థితి విషమించి తుర్రె మత్స్య రంభ మృత్యువాత పడింది. ఆమె మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పశువుల బంధ ప్రధాన రహదారికి మోక్షమెప్పుడు?

విశాలాంధ్ర-చింతపల్లి : రెండు మండలాలను కలిపే పశువుల బంధ ప్రధాన రహదారికి మోక్షమెప్పుడా అని చింతపల్లి మండలం లోని చౌడుపల్లి, పశువులబంధ వాసులతో పాటు జీకే వీధి మండలానికి చెందిన కొత్తపాలెం, వీరవరం, వంతడాపల్లి, జెర్రెల, మొండిగెడ్డ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వాల హయాంలో అంతంత మాత్రంగా ఉన్న రహదారులలోనే ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉన్న చింతపల్లి నుంచి చౌడుపల్లి, పశువుల బంధ, కొత్తపాలెం మీదుగా మొండిగెడ్డ కు నేడు రహదారి రూపంలో గ్రహణం పట్టింది. మును పెన్నడూ లేనివిధంగా ప్రధాన రహదారి అత్యంత అధ్వాన్నంగా తయారైంది. దీంతో ఆర్టీసీ సర్వీసు తిరగలేని పరిస్థితి నెలకొంది. చింతపల్లి మండలంలోని గ్రామాలతో పాటు, జీకే వీధి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు అవసరమైన మొండిగెడ్డ ఆర్టీసీ సర్వీసును తాత్కాలికంగా రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం మరో మార్గం గుండా నడుపుతున్న సంగతి పాఠకులకు తెలిసిందే. వైకాపా ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ప్రధాన రహదారుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. ఇందులో చింతపల్లి, జీకే వీధి మండలాలను కలిపే మొండిగెడ్డ ఆర్టీసీ సర్వీసు ఒకటి. ఈ ప్రభుత్వం వచ్చే 4 ఏళ్లు పూర్తి అయినప్పటికీ చింతపల్లి నుంచి చౌడుపల్లి, పశువులబంధ, కొత్తపాలెం మీదుగా మొండిగెడ్డ వెళ్లే ప్రధాన రహదారిని మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు ఈ రెండు మండలాల ప్రజాప్రతినిధులతో పాటు ఎమ్మెల్యే చొరవ చూపాలని అదే క్రమంలో అధికారులు కూడా తమ ప్రాంతానికి తారు రోడ్డు నిర్మాణం చేసి ఆర్టీసీ సర్వీసును కదుగుల గ్రామం మీదుగా కాకుండా పశువుల బంధ మీదుగా నడపాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ సమస్యలపై నేడు ధర్నా

విశాలాంధ్ర-మాకవరపాలెం: పెరుగుతున్న విద్యుత్ చార్జీల సమస్యలపై టీడీపీ ఆధ్వర్యంలో ఈ నెల 10న సోమవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల టీడీపీ అధ్యక్షులు ఆర్‌వై. పాత్రుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పక్క ఎండలు మండుతునప్పటికీ విద్యుత్ కోతలు యధావిధిగా కొనసాగుతున్నాయని, అయితే విద్యుత్ చార్జీలు మాత్రం విపరీతంగా పెరిగాయన్నారు. దీనిపై మాకవరపాలెం సబ్‌స్టేషన్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రంపచోడవరం లో ఎమ్మెల్యే పర్యటన...

విశాలాంధ్ర-దేవీపట్నం: రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు నాగులాపల్లి ధనలక్ష్మి మంగళవారం రంపచోడవరం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారని వైసీపీ శ్రేణులు వెల్లడించారు మంగళవారం ఉదయం రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో హెడ్స్ మీటింగ్‌లో పాల్గొంటారని. మధ్యాహ్నం రంపచోడవరం తహశీల్దారు కార్యాలయం ఆవరణలో రంపచోడవరం మండల మూడో విడత వైయస్సార్ ఆసరా సంబరాలు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.అదేరోజు రంపచోడవరం మండలం భీమవరం వాడపల్లి గ్రామాలలో వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అనంతరం వాడపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున మండల కన్వీనర్ ఎంపీపీ సర్పంచ్లు వైస్ ఎంపీపీలు జేసీస్ మండల ఇంచార్జ్ సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని మండల నాయకులు పిలుపునిచ్చారు.

అమ్మవారిని దర్శించుకున్న హైకోర్ట్ జడ్జి సుజాత

విశాలాంధ్ర-దేవీపట్నం: అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం గొందూరు గ్రామంలో గోదావరి నది ఒడ్డున వేంచేసిన మాతృశ్రీ గండి పోచమ్మ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి సుజాత ఆదివారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శాలువతో సన్మానించారు.జ్ఞాపికను బహుకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో ప్రాచుర్యం కలిగిన గండి పోచమ్మ తల్లిని దర్శించుకోవటం అదృష్టంగా బావిస్తున్నానని అన్నారు ఆమె వెంట దేవదాయ ధర్మదాయ శాఖ కమీషర్ శ్రీనివాస్ రాజమహేంద్రవరం కు చెందిన దేవాదాయ శాఖ కార్యనిర్వా హకాధికారి వివి రెడ్డి కోరుకొండ సత్రం పంతులు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న మా భవిష్యత్తు లో ముమ్మన

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు 502 సచివాలయం పరిధి పాపయ్యరాజు పాలెం ఏరియా శివగాయత్రి నగర్ లో ఆదివారం మూడో రోజు జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమములో జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ప్రస్తుతం ఉన్న సంక్షేమ ఫలాలు నిరాటంకంగా అందాలంటే 2024 ఎన్నికలలో ప్రజలు వైసీపీని గెలిపించి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు, అనంతరం ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్లు కె.వి.ఆర్.లక్ష్మి,రోమాల నూకరాజు,దొడ్డి పద్మ,సదాశివుని రవితేజ,గృహ సారదులు భవాని,కృష్ణమూర్తి,చిన్నం నాయుడు,సత్యవతి,దుర్గాప్రసాద్,మరియు సంగమేశ్వర రావు,నాయుడు,వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

సోలార్ దీపాల పంపిణీ



విశాలాంధ్ర-జిమాడుగుల: మండలంలో జి మడుగుల పోలీసు వారు, సీఆర్‌పీఎఫ్, 198 బిఎన్ ఎ కౌయ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నెరోడివలస, చెక్కరి,జి.నిట్టపుట్టు మరియు గొప్పవీధి గిరిజన ప్రజలకు ఆదివారం 300 మందికి సోలార్ దీపాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల సిఐ సత్యనారాయణ గారు మాట్లాడుతూ గిరిజనులు ప్రతి ఇంటికి వెలుగునిచ్చే కార్యక్రమంలో ఇది ఒక భాగమని ప్రతి గిరిజని ఇంటికి 24 గంటలు కరెంటు ఉండే విధంగా కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ ఓసీ రాజా కెసి, జి మడుగులలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఎస్సై శ్రీనివాస్ మరియు సిఆర్పిఎఫ్ జవాన్ జిమాడుగుల పోలీస్ సిబ్బంది ,మహిళా పోలీస్ ,వాలంటీర్లు, జిమాడుగుల అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు

ఆయుర్వేదంతోనే ఆరోగ్యం

15 నుండి 21 వరకు ఉచిత ఆయుర్వేద యోగ శిక్షణ
29 నుండి మే 1 వరకు జీవన విద్య వర్క్ షాప్

అనేక వ్యాధుల నుండి విముక్తి

- ఆరోగ్య సదస్సులో భారత స్వాభిమాన ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు భిశెట్టి దోరమనాయుడు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: అనకాపల్లి జార్జ్ క్లబ్ లో పతంజలి యోగ సమితి, విశ్వ ఆయుర్వేద పరిషత్, భారత స్వాభిమాన ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు భిశెట్టి దోరమనాయుడు ఆధ్వర్యం లో ఆదివారం నిర్వహించిన ఆరోగ్య సదస్సు లో ఆరోగ్య ధాత్రి ఆయుర్వేద పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ సుందర్ రాజ్ పెరుమల్లు నొప్పులు కలిగించే అత్యంత క్లిష్టమైన వ్యాధుల నివారణ పై ప్రసంగించారు. లంబార్ స్పాండిలోసిస్, సెర్వికల్ స్పాండిలైటిస్, ఆస్టియో ఆర్థరైటిస్, అంకైలోసింగ్ స్పాండిలైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, సోరియటిక్ ఆర్థరైటిస్, వంటి నొప్పులు కలిగించే వివిధ వ్యాధుల ఉత్పత్తికి కారణములు విపులంగా వివరించారు. అనారోగ్యకర ఆహారం, అస్తవ్యస్తమైన జీవన శైలి, విపరీతమైన మానసిక వత్తిడి వల్లనే శరీరంలో డిజెనరేటివ్ చేంజెస్ జరిగి ఎముకలు కార్టిలేజ్ అరిగిపోయి నొప్పులు ఉద్భవిస్తాయి అని చెప్పారు. అయితే డిజెనరేషన్ నుండి రీజనరేషన్ వైపు వెళ్లే అవకాశం తప్పక ఉన్నది అని చెప్పారు. మనమందరం ఎముకలు అరిగిపోతే తిరిగి పెరగవని అనుకోవడం సరికాదు అని చెప్పారు. ఏ వయస్సులో అయినా స్కెలిటల్ సిస్టమ్ ను రీజనరేట్ చెయ్యవచ్చు అని చెప్పారు. ఆయుర్వేద పంచకర్మ చికిత్సలు, యోగ, ప్రాణాయామం, ధ్యానం ద్వారా అతిక్లిష్టమైన వ్యాధులకు సైతం శాశ్వత పరిష్కారం పొందవచ్చును అని చెప్పారు. మంచి ఆహారం, సమయానికి భోజనం, సమయానికి నిద్ర, సూర్యోదయం కన్నా ముందు మేల్కొనడం శారీరక శ్రమ చెయ్యడం, మనస్సు ను ప్రశాంతంగా ఉంచడం ద్వారా నొప్పులు కలిగించే ఎన్నో వ్యాధులను రాకుండా నివారించవచ్చు అని చెప్పారు. అలాగే ఆరోగ్య ధాత్రి ఆయుర్వేద పరిశోధనా సంస్థ లో ఈ నెల 15 నుండి 21 వరకు జరిగే ఉచిత ఆయుర్వేద యోగ శిక్షణా సప్తాహం మరియు 29 నుండి మే 1 వరకు జరిగే జీవన విద్య వర్క్ షాప్ లో అందరినీ పాల్గొన వలసింది గా కోరారు. ఘనంగా సత్కరించారు. తుమ్మపాల ఎస్వీడీఎస్ కార్యదర్శి కర్రి జోగి నాయుడు మాట్లాడుతూ పూర్వం కాలం లో తినే ఆహారం వదిలి పాశ్చాత్య ఆహారాన్ని తీసుకొనుట వలన అనేక జబ్బులు మధుమేహం గుండె వ్యాధి క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాధులను నియంత్రించు ప్రకృతి వ్యవసాయం తయారుచేయబడిన చిరుధాన్యాలు కొర్రలు రాగులు గంటలు జొన్నలు అరికలు అండు కొర్రలు మొదలగు చిరుధాన్యాలు తినటం వలన ఎముకలు దృఢత్వాన్ని చెంది, కొలెస్ట్రాల్ను తగ్గిస్తుందని అన్నారు. అందరికీ చిరుధాన్యాల తో పోషకాహారాన్ని అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన వారు కి బూదిరెడ్డి నర్సింగరావు డ్రై ఫ్రూట్స్ తో తయారు చేసిన శక్తిమాన్ రాగి మాల్టును మాల్ట్ అందించారు. ఈనాటి సదస్సులో మహిళా యోగ సభ్యులు, స్కూల్ పిల్లల నుండి వయో వృద్ధుల వరకు ఎంతో మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎంకే జోగి నాయుడు, మల్ల నరసింగరావు, పెంటకోట సుబ్రహ్మణ్యం, కోలపర్తి కన్నబాబు, కొణతాల శివాజీ, రామకృష్ణ, గణేష్, ఆదారి దేవకి తదితర యోగ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు పెంటమాంబ అమ్మవారి అనుపోత్సవం

జాతర మహోత్సవ ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర- పెద గంట్యాడ: గత 15 రోజులుగా నెల్లి ముక్కు గ్రామ పంచాయతీ 14 గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత శ్రీ పెంటమాంబ పండగ కార్యక్రమాల్లో భాగంగా అమ్మవార్ల ఘటాలు ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతూ సోమవారం శ్రీ పెంటమాంబ అనుపు మహిత్సవం,మంగళవారం శ్రీ కుంచుమాంబ పండుగల తో కార్యక్రమలు పూర్తి అవుతాయని ఆలయ కమిటీ పెద్దలు,నెల్లిముక్కు గ్రామ పంచాయతీ నాయకులు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆదివారం నాటికి భక్తులకు సకల సదుపాయాలు ఏర్పాటు చేసామన్నారు. క్యూలైన్లు తో పాటు మంచి నీరు,మజ్జిగ, పులిహెూర ప్రసాదాలు అందజేస్తామని తెలిపారు. ఆదివారం రాత్రి 2 గంటల నుండి సోమవారం రాత్రి 12 గంటల వరకు భక్తులకు శ్రీ పెంటమాంబ అమ్మవారి దర్శనం కలుగుతుందన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్యా, కార్పొరేటర్లు ,కార్మిక సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ,గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని శ్రీ పెంటమాంబ అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెంటమ్మ తల్లి మహా శక్తి వంతమైన అమ్మవారు అని స్టీలుప్లాంట్ నిర్మాణం నుండి పాత నెల్లిముక్కు గ్రామం నుండి తరలించి ఈ ప్రాంతంలో ప్రతిష్టించిన నాటి నుండి ఇప్పటి వరకు దిన దిన అభివృద్ధి చెందుతూ బక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారి మహిమలును అభివర్ణించారు. కుల మత బేధాలు లేకుండా అందరు అమ్మవారిని దర్శించి ఆశీస్సులు పొందాలన్నారు. కార్యక్రమంలో పులి రామణరెడ్డి, గొందేసి మహేశ్వర రెడ్డి, అప్పలరెడ్డి, యేల్లేటి శ్రీనివాసరావు, దొమ్మేటి అప్పారావు, ముద్దర్తి శ్రీరామ మూర్తి, నామాల పెంటయ్య, అప్పలరాజు,పులి రాజా,పిట్ట బాంబ్,గురునాథ్ రెడ్డి, నిలాపు అప్పన్న మర్దుపుడి వరదేసి,గంట్యాడ గురుమూర్తి, సుమన్ రెడ్డి,కోరిబిల్లి అప్పారావు, గోవింద్,ఈశ్వరరావు,పెంట రావు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జనమంతా సుభిక్షంగా ఉండాలంటే జగనన్న మళ్ళీ రావాలి

బెన్నవరం సచివాలయ కన్వీనర్ బొజ్జన్న దొర



విశాలాంధ్ర -చింతపల్లి: జననేత జగనన్నే మళ్ళీ రావాలి. సంక్షేమ పథకాలతో జనమంతా సుభీక్షంగా ఉండాలి అంటూ బెన్నవరం సచివాలయ కన్వీనర్ బచ్చల బొజ్జన్న దొర అన్నారు. మండలంలోని బెన్నవరం పంచాయితీ లొ ఆదివారం జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్ అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనమంతా సుభిక్షంగా ఉండాలంటే జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గృహ సారదులు అప్పారావు, మేరి, శ్రీను భగత్ రామ్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంకష్టహర చతుర్థి హోమాలు ...

విశాలాంధ్ర -చోడవరం: రాష్ట్రం లోని స్వయంభూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్విత శక్తి ప్రపత్తులు కలిగిన చోడవరం శ్రీ కార్యసిద్ధి స్వయం భూ విఘ్నేశ్వరుని సన్నిధిలో సంకష్ట హర చతుర్థిని పురస్కరించుకుని ఆదివారం భక్తులచే సామూహికంగా శ్రీ లక్ష్మీగణపతి హోమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో వేకువజామునే స్వామికి పురుష సూక్త విధానంలో పంచామృ తాభిషేకములు, గణపతి అథర్వణ శీర్షం పారాయణ క్రమంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన, బాటసారులకు మజ్జిగ వితరణ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, ఈ.ఓ. ఎస్.వి.వి.సత్యనారాయణ మూర్తి, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు సేవకులు విరాళదాతలు పాల్గొన్నారు

రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ ప్రాజెక్ట్ ప్రకటించిన అడ్వాన్స్ వా

విశాలాంధ్ర-విశాఖ సిటీ: ఎడ్వెన్సా ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (గతంలో కే ఎల్ కే ఎలక్ట్రికల్ లిమిటెడ్ సాంకేతిక పరిష్కారాల ప్రదాత, ఇది వేగవంతమైన ప్రోటోటైపింగ్ ద్వారా కార్పొరేట్ ఆవిష్కరణలలో ప్రత్యేకత కలిగి ఉంది. స్కేల్‌లో సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లను రూపొందించడం ద్వారా వేగంగా విస్తరించడంలో వారికి సహాయపడుతుంది. కంపెనీ కొత్త ప్రాజెక్ట్ రసీదును ప్రకటించినట్టు కంపెనీ ఛైర్మన్ ఉప్పులూరి శ్రీనివాస శ్రీకాంత్ చెప్పారు. యునైటెడ్ స్టేట్స్‌లోని దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఎడ్వెన్సా టెక్ ఇంక్ ద్వారా బిగ్ ఫోర్ కన్సల్టింగ్ కంపెనీతో వ్యూహాత్మక రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ స్పేస్‌లో కలిగి ఉందన్నారు. ఎడ్వెన్సా ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ఈఈఎల్) ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థల్లో పెరుగుతున్న డిమాండ్‌ను ఉపయోగించుకునేందుకు, అల్ మరియు ఫిజికల్ రోబోట్‌లతో కూడిన డిజిటల్ వర్క్‌ఫోర్స్ (రోబోటిక్ ప్రాసెస్ ఏజెంట్లు)తో దాన్ని పెంపొందించడం ద్వారా శ్రామిక శక్తి ఉత్పాదకతను పెంపొందించే విధానాన్ని మార్చడానికి ఒక కేంద్రీకృత చొరవను ప్రారంభించిందన్నారు. నేల ఉత్పాదకతపై. రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ అనేది సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ, ఇది డిజిటల్ సిస్టమ్‌లు మరియు సాఫ్ట్‌వేర్‌తో పరస్పర చర్య చేసే మానవ చర్యలను అనుకరించే సాఫ్ట్‌వేర్ రోబోట్‌లను రూపొందించడం, చేయగలవని చెప్పారు

శ్రమదానంతో రహదారి మరమ్మతులు

మాజీ ఎంపీపీ బాబురావు

విశాలాంధ్ర-చింతపల్లి: తమ గ్రామ ప్రధాన రహదారి మరమత్తు పనులను శ్రమదానంతో నిర్వహించుకుంటున్నామని మాజీ ఎంపీపీ వంతల బాబురావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కొమ్మంగి పంచాయతీలోని కొలపరి సమీప మారుమూల గ్రామమైన పొర్లుబంధ కు వెళ్లే ప్రధాన రహదారి ఈ మధ్య కురిసిన వర్షాలకు మట్టి కొట్టుకు పోవడంతో మరింత అధ్వాన్నంగా తయారైంది. దీంతో ద్విచక్ర వాహన దారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ వంతల బాబురావు (బాబి) చొరవ తీసుకుని గ్రామస్తులతో కలిసి రహదారి మరమత్తు పనులకు ఉపక్ర మించారు. గ్రామస్తులంతా శ్రమదానం చేయడంతో ఎట్టకేలకు రహదారి మరమ్మత్తులు తాత్కాలికంగా పూర్తయ్యాయి. కొలపరి గ్రామం పొలిమేర వరకు తారు రోడ్డు ఉంది. అక్కడినుంచి ఒకటిన్నర కిలోమీటర్ మట్టి రోడ్డు ఉంది. ఈ మట్టి రోడ్డు ఈ మధ్య కురిసిన అకాల వర్షాలకు కుట్టుపోయి దెబ్బతింది. దాంతో బాబురావు ఆధ్వర్యంలో శ్రమదానం చేసి గ్రామస్తులు రహదారిని బాగు చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర -మాకవరపాలెం: మాకవరపాలెం మండలం పిపి. అగ్రహారం వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఒకరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఆదివారం ఉదయం మాకవరపాలెం నుంచి జంగాలపల్లి వెళ్లే ట్రాక్టర్ జంగాలపల్లి నుంచి మాకవరపాలెం వైపు వస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో ఒక వ్యక్తికి తలపై గాయ మైంది. దీంతో 108లో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ప్రజల సమస్యలకు కార్యకర్త భరోసా గా ఉండాలి

విశాలాంధ్ర-దేవీపట్నం: ప్రజలు ఎదుర్కొంటున్నా సమస్యలకు టీడీపీ కార్యకర్తలు భరోసాగా నిలవాలని రంపచోడవరం మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కారం సురేష్ బాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రంపచోడవరంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ క్యాంప్ కార్యాలయం నందు ఆదివారం జరిగిన మండల సమన్వయ కమిటీ సమావేశం మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు ఆధ్వర్యంలో జరిగినది .దీనికి ముఖ్యఅతిథిగా అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు కారం సింహాచలం పాల్గొన్నారు. సమావేశంలో మండలంలో జరగవలసిన హౌస్ మ్యాపింగ్ విషయాలపై చర్చించడం జరిగినది. దీనిపై బూత్ ఇన్చార్జిలకు వివరించడం జరిగింది. మండలంలోని గ్రామాల్లో వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన కార్యదర్శి అనంత మోహన్, మండల మహిళా అధ్యక్షురాలు వంతల అచ్చియమ్మ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కుంజం బాపన్న దొర, ఐటీడీపీ కోఆర్డినేటర్ మడకం పండు దొర ,క్లస్టర్ ఇంచార్జ్ ,యూనిట్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్ లు గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

బెంతు, వాల్మీకి, ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానం రద్దుకు కృషి

విశాలాంధ్ర-చింతూరు: చింతూరు ఆదివాసీ జేఏసి ఆధ్వర్యంలో చింతూరు మండల కేంద్రం లో ఆదివారం ఆదివాసీ , యమ్ పి టి సి సర్పంచ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బెంతు, వాల్మీకి ల అసెంబ్లీ తీర్మానం రద్దుకు ,గ్రామ గ్రామాన ఈ అంశంపై ప్రజలకు అవగాహన,చైతన్యవంతం చేయుటకు మరియు భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక చేయడం జరిగింది . ఈ అంశం లో ఆదివాసీ సమాజానికి జరుగుతున్న అన్యాయంపై తాము కూడా ముందుండి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చింతూరు మండల సర్పంచులు, యమ్‌పిటిసి సభ్యులు తెలియజేశారు. ఈ సమావేశం లో ఆదివాసీ జేఏసి నాయకులు జల్లి.నరేష్, సీసం .సురేష్ .చిన్నారెడ్డి, రాజు, సోడి.నారాయణ, కణితి గణేష్, మానె. ప్రవీణ్, బాలకృష్ణ, బొగ్గా. ముత్తయ్య బాబురావు. యం. పి.పి అమల మరియు వివిధ పంచాయితీల సర్పంచులు పాల్గొన్నారు.

అన్వీ సిస్టమ్స్ నుంచి రివల్యూషనరీ గ్రాఫేన్ టెక్నాలజీ

విశాలాంధ్ర-విశాఖపట్నం: అన్వీ (ఏఎన్డబ్ల్యుఐ) సిస్టమ్స్ తన అధునాతన ఓరా మెమరీ, ఎన్వీఎంఈ స్టోరేజీ పరికరాలకు సంబంధించి వినూత్న గ్రాఫేన్ టెక్నాలజీని ప్రారంభించింది. ఈ అధునాతన ఉత్పత్తులు అసమానమైన పనితీరు, మెరుగైన సామర్థ్యం, అధిక కాలం మన్నికకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచాయి. ఓరా లైనప్‌లో వ్యక్తిగత వినియోగదారుల నుంచి డేటా సెంటర్‌లు, ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్‌ల వరకు విభిన్న వినియోగదారు అవసరాలను తీర్చడానికి వివిధ సామర్థ్యాలు, ఫారమ్ కారకాలు ఉన్నాయి. గ్రాఫేన్ టెక్నాలజీని చేర్చడం ద్వారా అన్వీ సిస్టమ్స్ ఓరా ఉత్పత్తులు సరైన ఉష్ణ నిర్వహణను నిర్ధారిస్తాయి. థర్మల్ థ్రోట్లింగ్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మెరుగైన థర్మల్ పనితీరును కలిగి ఉంది. సమర్థవంతమైన హీట్ డిస్సిపేషన్ మెమరీ మాడ్యూల్స్ ఎన్వీఎంఈ ఎస్ఎస్డీలను చల్లగా ఉంచుతుంది. ఇంటెన్సివ్ వర్క్‌లోడ్ సమయంలో కూడా స్థిరమైన నమ్మదగిన ఆపరేషన్‌ను నిర్ధారిస్తుంది. థర్మల్ థ్రోట్లింగ్‌ను నిరోధించడం ద్వారా ఓరా మెమరీ స్టోరేజ్ పరికరాలు వేగంగా చదవడం, వ్రాయడంతో పాటు మరింత ప్రతిస్పందించే సిస్టమ్‌ను అందిస్తాయి. గ్రాఫేన్ స్టిక్కర్లు సన్నగానూ యోగ్యమైనవిగానూ వున్నాయని అన్వీ సిస్టమ్స్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో ఉదయ్ కిరణ్ కొణతాల తెలిపారు.

డివిజన్ స్థాయి గొండ్వాన క్రికెట్ కప్ టోర్నీ ప్రారంభం

విశాలాంధ్ర -ఎటపాక: ఎటపాక మండలం కృష్ణవరం గ్రామంలో డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం గోండ్వానా గొండు మహాసభ జాతీయ నాయకులు మడివి నెహ్రూ చేతుల మీదుగా ఆదివారం ప్రారంబించారు. అనంతరం కుసుమనుపల్లి, కృష్ణవరం జట్ల మధ్య మ్యాచ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు చిచ్చడి సూరిబాబు, ఆదివాసి నాయకులు ఎటిఎ మండల అధ్యక్షులు కాకరాజు, కుంజ శ్రీను దుర్గరెడ్డి,రాజేష్ ,మల్లేష్, గ్రామస్తులు సి.హెచ్ రామారావు, గౌరీదేవి పేట పీడి మాస్టారు రమేష్ ,ఉపాధ్యాయులు నాగేశ్వరావు, సత్యనారాయణ, సున్నం శీను, సోయం రామారావు, దానే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నరవలో చలివేంద్రం ఏర్పాటు చేసిన జన సైనికులు



విశాలాంధ్ర-పెందుర్తి: పవన్ కళ్యాణ్ ఆశయసాధనకు, డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విశాఖ జిల్లా, పెందుర్తి నియోజకవర్గం జనసేన నాయుకులు స్పష్టం చేసారు. జీవీఎంసీ 88వ వార్డు, నరవలో చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయుకులు జనార్దన్ శ్రీకాంత్, పార్వతి, గల్ల శ్రీనివాసరావు, శేఖర్ తదితరులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం హయాంలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు సేవాకార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ రావాలి.. కాలం మారాలి అంటూ జనసైనికులు నినాదాలు చేసారు.

ఆంధ్రా బ్యాంక్ చీఫ్ మేనేజర్ (విశ్రాంత) కీ.శే. నరసింహంకు ఘన నివాళులు



విశాలాంధ్ర -చోడవరం: ఆంధ్రా బ్యాంక్ చీఫ్ మేనేజర్ (విశ్రాంత), చోడవరం శ్రీ గణేశ గాయిత్రీ బ్రాహ్మణ సేవా సంఘం/కేంద్రం కార్యదర్శి కీ.శే. ఇచ్ఛాపురపు లక్ష్మి నరసింహం అకాల మరణానికి చింతిస్తూ సంఘ అధ్యక్షులు కందర్ప రామేశం(రమేష్), మంథా గౌరీ శంకర్ ల ఆధ్వర్యంలో ఆదివారం గాయత్రి భవనంలో సంస్మరణ సభ నిర్వహించారు. స్వర్గీయ లక్ష్మి నరసింహం (ఐ.ఎల్.ఎన్) సంస్మరణ సభకు విచ్చేసిన కందర్ప రమేష్, కందర్ప కృష్ణమూర్తి, మంథా గౌరీ శంకర్, గుంటూరు సత్యనారాయణ, మాండలిక వీరన్న పంతులు, వారణాశి రామలింగ శాస్త్రి తదితర బ్రాహ్మణ సంఘం బాధ్యులు ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రాహ్మణ భవనం కొరకు భమిడిపాటి కుటుంబీకులు దగ్గర స్థలాన్ని సంపాదించి పెట్టి నిర్మాణానికి ఎంతో శ్రమించారని తెలిపారు. అంకుపాలెం రోడ్డులో గల బ్రాహ్మణ ప్రత్యేక కైలాస వాటిక నిర్మాణానికి ఆయన కృషి ఎంతగానో కృషి చేశారని, సమాజ సేవే ధ్యేయంగా పని చేసేవారన్నారు. సంఘ పరంగానూ, వ్యక్తిగతంగానూ ఐ.ఎల్. ఎన్. సంఘానికి, సభ్యులకు చేసిన సేవలను మరువలేనివని తెలియజేశారు. కార్యక్రమంలో పుల్లేవు శ్యామ్ ప్రసాద్, కందర్ప భాస్కరరావు, కందర్ప మూర్తి, ప్రాత రాజశేఖర్, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, కీ.శే. ఐ.ఎల్.ఎన్. వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో సంపూర్ణ ఆరోగ్యం

స్వామి పరిజ్ఞయేనందజీ మహారాజ్.....

ఉచిత వైద్య శిబిరంలో 100 మందికి పరీక్షలు...



విశాలాంధ్ర-దేవీపట్నం: పేద గిరిజన ప్రజల ఆరోగ్య పరిరక్షణ సేవా దృక్పదమే ధ్యేయంగా గత నాలుగు దశాబ్దాలుగా రంపచోడవరం కేంద్రంగా ఏజెన్సీ లోని రంపచోడవరం, జడేరు, పోతవరం, ఆకు మామిడి కోట లలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ తక్కువ ఖర్చుతో నిపుణులైన వైద్యులుతో సంపూర్ణ ఆరోగ్యం అందించటానికి శ్రీ రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ అన్నారు. ఏలూరు రామకృష్ణ మఠం కార్యదర్శిగా పనిచేస్తూ రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం కు కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సారిగా ఆయన సిరిగిండల పాడు క్యాంపు కు మిగిలిన సంస్థ ప్రతినిధులతో విచ్చేశారు.



ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవా కార్యక్రమాలు విస్తృతం పర్చుతామన్నారు. అనంతరం జరిగిన వైద్యశిబిరంలో వైద్య శిభిరం లో డాక్టర్ తలారీ సుబ్బారావు, డాక్టర్ డి భాస్కర్, డాక్టర్ రాయుడు శ్రీనివాస్ డాక్టర్ సంపత్ కుమార్ లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా సుమారు వంద మందికి పరీక్షలు నిర్వహించారు. వీరిలో అవసరమైన వారికి రక్తపరీక్షలు 63మందికి, థైరాయిడ్ పరీక్షలు నలుగురికి ఫీజియో థెరపీ తొమ్మిది మందికి ఎక్స్-రే లు పదమూడు మందికి ఈ సి జీ ఇద్దరికీ చేసినట్లు స్వామీజీ తెలిపారు. ఈ వైద్య శిబిరం లో రామకృష్ణ మిషన్ మేనేజర్ స్వామి రఘువీరానందాజీ. స్వామి సేవ్యనందజీ స్వామి ప్రథితానాందజి రామకృష్ణ మిషన్ క్యాంప్ కో - ఆర్డినేటర్ కానుమొను శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. పరమహంస యోగానంద నేత్రాలయ వేమగిరి వారిచే సుమారు అరవై మందికి కంటిపరీక్షలు నిర్వహించి అవసరమైన పదిహేను మందికి కళ్లజోళ్లు. ఏడు మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు స్వామీజీ పరిజ్ఞయే నందజీ తెలిపారు.దూర ప్రాంతాల నుండి వచ్చిన రోగులకు వారి సహాయకులు కు అన్న వితరణ చేసినట్లు స్వామీజీ పరిజ్ఞయే నందజీతెలిపారు.

ఈస్టర్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

విశాలాంధ్ర-విశాఖ సిటీ: విశాఖపట్నం రామకృష్ణ బీచ్ దరి గ్రేటర్ విశాఖ ఐక్య పునరుద్దాన వేడుక సభ ఆదివారం నిర్వహించారు. కల్వరి బాప్టిస్ట్ చర్చ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ మాట్లాడుతూ సిలువ మీద మోసి మన లందరినీ విముక్తి చేయడం కోసం ఆయన మరణించడం మనందరికీ తెలుసు, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అని ఏసుక్రీస్తు వారు చెప్పిన మాటలను ప్రతి క్రైస్తవుడు ఆచరించి ఇతరులకు మార్గదర్శకంగా క్రైస్తవుడు తన జీవితాన్ని మలుచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియచెప్పారు. ముఖ్యమంత్రి మన ప్రియతమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి క్రైస్తవుల పట్ల చేస్తున్న సేవలను జాన్ వెస్లీ తెలియజేశారు. వచ్చిందని ఆ రక్షణ ద్వారానే మనందరం జీవించగలుగుతున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రోనాల్డ్ విలియమ్స్, మాథ్యూరీ పీటర్, స్టీవెన్ విల్సన్ బాబు, జేమ్స్ స్టీఫెన్. . దన్న కుమార్, కేపీ జాన్సన్, నుదురుపాటి శ్రీనివాస్, నారాయణరావు, సుమతి, కల్వరి బాప్టిస్ట్ చర్చ్ ప్రతినిధులు పాల్గొన్నారు

లాసిక్ చికిత్సలతో కళ్లజోడు, కాంటాక్ట్ లెన్స్ ల నుంచి శాశ్వత విముక్తి

విశాలాంధ్ర-విశాఖ సిటీ: నేత్ర వైద్య రంగంలో విశేష ఖ్యాతి గడించిన సంధ్య కంటి ఆసుపత్రి 10 వేల లాసిక్ చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి కీలక మైలురాయిని అధిగమించింది. కళ్లజోడు, కాంటాక్ట్ లెన్స్ ల నుంచి శాశ్వతంగా విముక్తి కలిగించేలా అంతర్జాతీయ స్థాయి పర్సనలైజ్డ్ జర్మన్ టెక్నాలజీ లాసిక్ చికిత్సలను సంధ్య కంటి ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చాయని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మునగపాటి భార్గవ్ రామ్ చెప్పారు. సంధ్య కంటి ఆసుపత్రి ద్వారా గడచిన మూడున్నర దశాబ్దాలుగా ప్రజలకు నేత్ర వైద్య చికిత్సలను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, ప్రపంచ శ్రేణి కంటి చికిత్సలను ప్రజలకు చేరువ చేశామని తెలిపారు. ప్రముఖ లాసిక్ చికిత్సా నిపుణులు డాక్టర్ శశికపూర్ మాట్లాడుతూ.. సంధ్య కంటి ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చిన జర్మన్ టెక్నాలజీ లాసిక్ విధానం ద్వారా దృష్టి లోపాలను అత్యంత ప్రభావవంతంగా పరిష్కరించవచ్చని, అన్నారు. లాసిక్ చికిత్సలతో పాటు ఐసీఎల్, పిడియాట్రిక్ ఐ కేర్, ఆక్యులర్ కాస్మెటాలజీ, గ్లకోమా, ఫెమ్టోసెకండ్ లాసిక్, డయాబెటిక్ రెటినోపతి, బొటాక్స్, కేటరాక్ట్, మెల్లకన్ను సమస్యలకు అత్యున్నత శ్రేణి చికిత్సలు తమ ఆసుపత్రిలో లభిస్తాయని వివరించారు. రాష్ట్రంలోనే అత్యాధునిక సాంకేతికతతో కూడిన తమ ఆసుపత్రిలో అందుబాటులో వున్న నేత్ర వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శశికపూర్ కోరారు. ఈ సమావేశంలో సంధ్య కంటి ఆసుపత్రి సెంటర్ మేనేజర్ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతులు చేపట్టకపోతే రిలే నిరాహారదీక్ష

విశాలాంధ్ర-అచ్యుతాపురం : అచ్యుతాపురం నుండి అనకాపల్లి రహదారి పనులు చేపట్టకుంటే రిలే నిరాహారదీక్ష చేపడతామని శ్రీమంతుడు ఆదారి రామకృష్ణ తెలిపారు. స్థానికులకు, ద్విచక్ర వాహనచోదకులకు, బాటచారులకు, రహదారి గుంతల కారణంగా ప్రమాదాలు జరిగి అంగవైకల్యం, ప్రాణనష్టం కలిగిన బాధిత కుటుంబీకులకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా పోరాటానికి పిలుపునిచ్చారు. రహదారి సమస్య త్వరతగతిన పరిష్కరించకపోతే పరిశ్రమల సిఎస్ఆర్ నిధుల దుర్వినియోగంపై పోరాడుతామన్నారు.

సోమవారం 'డయల్ యువర్ మేయర్', 'స్పందన' కార్యక్రమాలు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఈ నెల 10వ తేదీన సోమవారం ఉదయం 10.00 గంటల నుండి 11. 00 గంటల వరకు "డయల్ యువర్ మేయర్" కార్యక్రమం టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా మరియు 11.00 గంటల నుండి 1.00 గంట వరకు "స్పందన" కార్యక్రమం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని మేయర్ మరియు కమిషనర్ ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అనకాపల్లి: మిత్ర కే సి జి ఎఫ్ అనకాపల్లి వాసవి క్లబ్ నందు ఆదివారం కుమ్మర వీధి నందీశ్వర్ ఆలయం వద్ద క్లబ్బు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ గుండా రమేష్ గుప్తా పాల్గొని నిరుపేదలకు ఐదుగురు పేదవాళ్లకు 200 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు,ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కే సి జి ఎఫ్ ఫండ్ కి సూర్య రవితేజ, బొగ్గరపు కళ్యాణ్ , 2500 చొప్పున ఇద్దరు డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ బండారు సతీష్ , సెక్రెటరీ వెంకటరమణ, సతీష్ కుమార్ , జోన్ చైర్మన్ రాము మరియు మెంబర్స్ నాగేశ్వర్ రావు, మూర్తి,ఫణి, వేణు,రంగబాబు, మొదలైన వారు మరియు ఇతర వాసవి సభ్యులు పాల్గొనడం జరిగింది

జగనన్న పరిపాలనకై ప్రజలతో మమేకం

విశాలాంధ్ర-అచ్యుతాపురం : జగనన్న పరిపాలన కోసం ప్రజలతో మమేకం అవడం కోసమే మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కో-జెడ్పిటిసి నర్మాల కుమార్ అన్నారు. ఆదివారం దోసూరు గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు నచ్చినట్లైతే, వారి అంగీకారంతోనే వారి గృహాలకు జగనన్న మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటించాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దేశంశెట్టి శంకరరావు, మండల సచివాలయం కన్వీనర్ రాజాన విజయ్, ఎమ్‌పిటిసి లాలం శ్రీను, ప్రసన్న, రాజాన అప్పారావు, నేతల శ్రీను, గండి శ్రీదేవి, తమరాల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

టీడిపి అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లు పున:ప్రారంభిస్తాం

పిసినికాడలో కాఫీ విత్ క్యాడర్‌లో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

విశాలాంధ్ర-అనకాపల్లి: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని అన్ని అన్నా క్యాంటీన్లు పున:ప్రారంభిస్తాం అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ గారు అన్నారు. మండలంలోని పిసిని కాడగ్రామంలో ఆదివారం జరిగిన కాఫీ విత్ కేడర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ టీడిపి శ్రేణులు వైకాపా నిరంకుశ, అవినీతి పాలనను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు హయాంలో తప్పా గ్రామాలలో అభివృద్ధి లేదని ఆరోపించారు.గతంలో నిత్యవసర వస్తువుల ధరలు ఇప్పుడు ఉన్న ధరలు బేరీజు వేస్తూ ప్రజలకు వివరించాలని కోరారు. రాష్ట్రంలో పేదలు బ్రతకలేని పరిస్థితి ఏర్పిందని ఆరోపించారు. గ్రామాలలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిసినికాడ గ్రామ టీడీపీ నాయకులు మళ్ళ బాలశ్రీను, దాడి బాలా,మళ్ళ అప్పారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు దాడి లక్ష్మణ రావు, ఆదారి గోవింద రావు, మళ్ళ వెంకట అప్పారావు, దాడి గణేష్, దాడి సత్యనారాయణ, మళ్ళ వెంకటేశ్వర రావు, ఆదారి సతీష్, దాడి రాంబాబు,మళ్ళ లింగి నాయుడు, బొద్దేడా రాంబాబు, ఆదారి రవి, దాడి సత్తిబాబు, ఆదా రి శ్రీను, మళ్ళ బలరాం, మళ్ళ నాగేష్, మళ్ళ మణికంఠ, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ వద్ద నేడు టిడిపి నిరసన

విశాలాంధ్ర-పరవాడ; టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా పరవాడ సబ్ స్టేషన్ వద్ద సోమవారం మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణ మూర్తి ఆధ్వ ర్యంలో ధర్నా చేపట్టనున్నట్టు మండల పార్టీ అధ్యక్షు డు వియ్యపు చిన్న ఆదివారం ఓ ప్రకటనలో తెలి పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉదయం 10 గంటలకు సబ్‌స్టేషన్ వద్దకు చేరుకొని ధర్నా కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని చిన్నా కోరారు.

ఘనంగా ఇఫ్తార్ విందు

సోదర భావానికి ప్రతీక రంజాన్

విశాలాంధ్ర-చింతపల్లి: ముస్లింలు పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు స్థానిక మజీద్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలన్నదే లక్ష్యంగా ముస్లిం యువత ఏర్పాటుచేసిన ఈ ఇఫ్తార్ విందుకు కుల, మతాలకతీతంగా ఆహ్వానించారు. గత నెలలో నెలవంక దర్శనంతో ప్రారంభమైన ఉపవాస (రోజా) దీక్షలు ప్రతిరోజు సూర్యోదయానికి ముందు సహరీతో ప్రారంభమై సాయంత్రం సూర్యాస్తమయ సమయంతో ఇఫ్తార్ తో ముగుస్తుంది. ఈ క్రమంలో సుమారు గడచిన 17 రోజులుగా జరుగుతున్న ఉపవాస దీక్షలో భాగంగా ముస్లిం యువత ఇతర కులం మతాలకు చెందిన వారిని ఇఫ్తార్కు ఆహ్వానించాలని సంకల్పం చేశారు. ఈ సంకల్ప సిద్ధికి అల్లా ఆశీస్సులు లభించాయి. దీంతో సుమారు 500 మంది ని ఆహ్వానించి ఘనంగా ఇస్తారు విందు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత,, స్థానిక ఎంపిటిసి సభ్యురాలు దాసరి ధారలక్ష్మి, తెదేపా అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, ఎస్సై అరుణ్ కిరణ్, కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు బృందం, స్థానిక వైద్యాధికారిణి లు, ముత్యాలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్ష, కోశాధికారులు దురియా హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు, వర్తక సంఘం నాయకుడు పెద్దిరెడ్ల బేతాళుడు, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, పాత్రికేయ మిత్రులు,

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ఆశయం

- సంక్షేమ పథకాలు అమలులో జాప్యం వద్దు
-గడపగడపకు మన ప్రభుత్వంలో మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ఆశయమని, అందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అందిస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో మూడవ రోజైన ఆదివారం కూడా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన కొనసాగించారు. ఆయన ఇంటింటికి వెళ్లి లబ్ధి పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తున్న సమయంలో వారిలో ఆనందం.. ప్రభుత్వం మీద నమ్మకం స్పష్టంగా కనిపించింది. ఒకటి, రెండు చోట్ల సాంకేతికపరంగా అర్హులకు పథకాలు అందని చోట మంత్రి అమర్నాథ్ సంబంధిత అధికారులను పిలిచి అర్హత గల వారికి పథకాలు అందించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.

తక్షణం పింఛన్ మంజూరు చేయండి

ఒక వికలాంగ బాలునికి పింఛన్ నిలిచిపోవడం పట్ల రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ఆ బాలుడికి పింఛన్ అందజేయాలి అంటూ మంత్రి అమర్నాథ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తుమ్మపాలకు చెందిన ఏ. ప్రసన్నకుమార్ అనే బాలుడు పుట్టినప్పటినుంచి అంగవైకల్యంతో బాధపడుతున్నాడు. మంత్రి అమర్నాథ్ చొరవతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ బాలునికి వికలాంగ పింఛన్ మంజూరు చేసింది. కొంతకాలం వరకూ పింఛన్ సక్రమంగానే వచ్చింది. ఆ తర్వాత నాలుగు నెలలు పింఛన్ నిలిచిపోయింది. ప్రసన్నకుమార్ తల్లిదండ్రులు అధికారుల చుట్టూ తిరిగి తమ గోడు వెళ్ళబుచుకోవడంతో పింఛన్ ని పునరుద్ధరించారు. మళ్లీ గత నెల రోజులుగా పింఛన్ నిలిపివేశారు. ఈ విషయాన్ని ప్రసన్నకుమార్ తల్లిదండ్రులు ఆదివారం తుమ్మపాల వచ్చిన మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. పింఛన్ కోసం అధికారులు చుట్టూ తిరగలేకపోతున్నామని వాపోయారు. వెంటనే మంత్రి స్పందించి ఎండిఓని పిలిపించి పింఛన్ నిలిచిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కారణాలు ఏమైనా వికలాంగుల విషయంలో ఇలా చేస్తే ఎలా? తక్షణం ప్రసన్న కుమార్ కి పింఛన్ అందాలి అంటూ ఆదేశాలు జారీ చేశారు. అలాగే అవయవాలు చచ్చుబడి నడవలేని పరిస్థితుల్లో ఉన్న ఆదారి సూరిబాబుకు బ్యాటరీ వెహికల్ మంజూరు చేస్తామని మంత్రి అమర్నాథ్ హామీ ఇచ్చారు. మాట మీద నిలబడి, ప్రజల కోసం పనిచేసే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒకరేనని, తిరిగి ఆయనను గెలిపించుకుంటే పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాలలో మరింత మార్పు వస్తుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. మాయ మాటలు చెప్పి అధికారం దక్కించుకోవాలనుకుంటు వచ్చే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జగన్మోహన్రెడ్డి పాలన పట్ల తాము సంతృప్తిగా ఉన్నామని చెప్పి వారిని వెనక్కి పంపాలని అమర్నాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏడాదికి ఒకసారి సంక్షేమ క్యాలెండర్ ను విడుదల చేసి దాని ప్రకారం పథకాలు తూ.చా తప్పకుండా అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అమర్నాథ్ చెప్పారు. ఈ పర్యటనలో భాగంగా గాంధీనగర్ లో అవసాన దశకు చేరుకున్న ఎస్సీ వెల్ఫేర్ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ను మంత్రి అమర్నాథ్ సందర్శించి, దాని మరమ్మతుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బీసీ వెల్ఫేర్ బాలుర హాస్టల్ లో రెండున్నర లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా 40 లక్షల రూపాయలతో చేపట్టిన తుమ్మపాల మూడవ సచివాలయ భవన నిర్మాణం చాలా కాలంగా నిలిచిపోయింది. దీనిని కూడా మంత్రి సందర్శించి, దీనికి సంబంధించిన అవసరమైన నిధులు విడుదల చేసి, నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఇలా ఉండగా స్థానిక 14వ వార్డు మెంబర్ కొయ్య జగదలక్ష్మి భర్త భాస్కర్, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అమర్నాథ్ ఆయన ఇంటికి వెళ్లి అతనిని పరామర్శించి, త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

చంద్రబాబు ను ముఖ్యమంత్రి గా గెలిపించుకోవడమే లక్ష్యం

- పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తాం
-టీడీపీ మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర-చింతపల్లి : నారా చంద్రబాబు నాయుడు ని తిరిగి ముఖ్యమంత్రి గా చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. ఆ పార్టీ మండల స్థాయి సమావేశం ఆదివారం లోతుగెడ్డ జంక్షన్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గడచిన నాలుగేళ్లుగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అటువంటి సమస్యలను అధిగమించాలంటే చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నారు. మొన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మూడు పట్టభద్రుల స్థానాలకు గాని 108 నియోజకవర్గాలలో పట్టబద్రులు వైకాపాకు వ్యతిరేకంగా తెదేపాకు అనుకూలంగా తీర్పును ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదే క్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికలలోను తెలుగుదేశం పార్టీ విజయ౦దు౦దు౦బ మోగించిన విషయం పాఠకులకు తెలిసిందే అన్నారు. అటువంటి అనుకూల పరిణామాలను సద్వినియోగం చేసుకొని పార్టీ శ్రేణులు ఇప్పటినుంచే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో పాడేరు నియోజకవర్గం లో తెదేపా విజయం తధ్యమని, పాడేరులో తెదేపా జెండా ఎగురవేయడంతో పాటు రాష్ట్రంలో 150 పైచిలుకు స్థానాలను తెదేపా కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

జైభారత్ విప్లవ రణభేరి సదస్సును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పరవాడ; విజయవాడలో ఈ నెల 16న జరిగే జైభారత్ సామాజిక విప్లవ రణభేరి సదస్సును విజయవంతం చేయాలని జైభారత్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను వాడచీపురుపల్లిలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు కార్యాలయంలో ఉప సర్పంచ్ కూండ్రపు శ్రీను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై భారత్ ఎస్సీ పోరాట వేదిక విశాఖ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు గూడాల రాజబాబు మాట్లాడుతూ జై భారత్ కుల నిర్మూలనకు అసమానతల అంతానికి కట్టుబడి ఉందన్నారు. కుల స్థిరీకరణ వాదాన్ని బద్దలు కొడుతూ కుల నిర్మూలన విప్లవ సంస్థలు ఆవిర్భవించిన జై భారత్ ఎస్సీ పోరాట వేదిక, జై భారత్ బిసి పోరాట వేదిక, జై భారత్ ఎస్టీ పోరాట వేదికలు ఐక్యంగా ఏర్పడి నిర్వహిస్తున్న రణభేరిని విజయవంతం చేయాలన్నారు. జైభారత్ సామాజిక విప్లవ రణభేరి ఎస్సీ, ఎస్టీ,బిసి ఐక్య వేదికల తరపున సామాజిక న్యాయం, సాధికారత, కులనిర్మూలన దిశగా పనిచేస్తాయని జైభారత్ ప్రతినిధి జి.వి. రమణ అన్నారు. సామాజిక బాధ్యత ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ ఉద్యమానికి మద్దతు తెలపాలని కోరారు. జై భారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి రమణ, ఎస్సీ పోరాట వేదిక ఉపాధ్యక్షుడు ఖదిజ్ఞాసి త్రిమూర్తులు, స్థానికులు గండి శ్రీను, పి.వెంకటేశ్వరరావు, కె.మహేష్, సూరిబాబు, పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఫార్మా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి : సిఐటీయూ

రోడ్డు పక్కన రసాయన వ్యర్థాలను విడిచి పెట్టి వెళ్లిపోయిన ఫార్మా వాహనాలు

విశాలాంధ్ర -వరవాడ; బహిరంగ ప్రదేశాల్లో ప్రమాదకర రసాయన వ్యర్థాలను విడిచి పెడుతున్న ఫార్మా పరిశ్రమల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం లంకెలపాలెం సమీపంలో రోడ్ల పక్కనే ఫార్మా కంపెనీలకు చెందిన వాహనాలు విషరసాయనిక వ్యర్థాలను విడిచి పెట్టడం వలన ఆయా ప్రాంతాల్లోని పిల్లలు వృద్దులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. కొందరు వాంతులు, తల తిరగడం తదితర కారణాలతో అస్వస్థకి గురవగా, మరికొందరు కళ్ళు ఎర్రబడి కళ్ల మంటలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. దీనిపై కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు నమూనాలను సేకరించి సమగ్రమైన విచారణ జరిపి సంబంధిత కంపెనీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో లంకెలపాలెం ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గనిశెట్టి హెచ్చరించారు.

ఇందుకూరుపేట లో 'మా నమ్మకం నువ్వే జగనన్న'



విశాలాంధ్ర -దేవీపట్నం: అల్లూరి సీతారామ రాజు జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో వైసిపీ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలతో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు పై ప్రజలు ఎంతో సంతృప్తితో ఉన్నారని ప్రతి కుటుంబంలోనూ జగన్ అందించిన సంక్షేమ ఫలాలు జగన్ ను మళ్ళీ అధికారంలోకి తీసుకొస్తాయని దీమాను పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమం లో ఇంటింటికి తిరిగి జగన్ పాలనలో నమ్మకం కల్గిస్తు ప్రజల్లో కూడా మా నమ్మకం నువ్వే జగనన్న భరోసా ఇస్తున్నారు ఈ కార్యక్రమం లో ఎంపిపి కుంజం మురళి సచివాలయం కన్వీనర్ కందుల బాబ్జీ వైస్ ఎంపిపి గారపాటి మురళి జెడ్పిటిశీ శీర్షం పెద్దబ్బాయి దొర సర్పంచ్ లు కారం కృష్ణ కోసు లక్ష్మణ దొర తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి నియోజకవర్గంలో రాక్షస పాలన

జనవాణి కార్యక్రమంలో మాట్లాడుతున్న సుందరపు

విశాలాంధ్ర-అనకాపల్లి: యలమంచిలి నియోజకవర్గంలో రాక్షస పాలన సాగుతుందని యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ అన్నారు.మండలం గంటవానిపాలెం గ్రామంలో జనవాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి సుందరపు విజయ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే జనసేన పార్టీ లక్ష్యమని అన్నారు.అచ్యుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు గోతులను కూడా కప్పలేని స్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. ప్రస్తుత ఎమ్మెల్యే వ్యాపారం చేసుకోవడానికి మాత్రమే ఎన్నికయ్యారని ప్రజలకు ఏమి సేవలు అందించలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి స్టిక్కర్లు అంటించుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా సమస్యలపై ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని జన సైనికులు ఎవరు భయపడవలసిన అవసరం లేదని మేము మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనవాణీ కన్వీనర్ పైల అప్పలనాయుడు,మునగపాక మండల ఇంచార్జ్ జనపరెడ్డి శ్రీనివాసరావు,మండల అధ్యక్షులు టెక్కలి పరశు రాం, ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్,ఉపాధ్యక్షులు పాలిపీని రాము,వేణి, అచ్యుతాపురం మండల అధ్యక్షులు బయలుపూడి రాందాసు,ఎలమంచిలి రూరల్ అధ్యక్షులు లాలం సోము నాయుడు,కారెడ్ల ప్రకాష్, కోరుకొండ ప్రసాద్, వీర మహిళలు మోటూరు శ్రీ వేణి, సరోజినీ, గంటవానిపాలెం గ్రామ అధ్యక్షులు లక్కరాజు శ్రీను , ప్రధాన కార్యదర్శి గొర్లి గోపి, ఉపాధ్యక్షులు కోన అప్పారావు మండల జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ



విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండలం లోని జీడిగుప్ప పరిధిలోనీ ప్రాంతంలో ఉన్నటువంటి సుమారు 50 కుటుంబాల వారికి ఆదివారం ఎటపాక ల్యాండ్ సర్వేయర్ .దీపిక తదితరుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. బియ్యం, దోమతెరలు, చీరలు, స్టీల్ ప్లేట్లు, పిల్లలకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ బ్యాట్లు, ఆడపిల్లలకు చున్నీలు, అలాగే అంగన్వాడి పిల్లలకు బిస్కెట్లు, అరటి పళ్ళు తినుబండారాలు ను దీపిక ల్యాండ్ సర్వేర్ %ఆ% ఆత్మీయ స్నేహితుల సహకారంతో అందజేశారు. సుమారు 50 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ల్యాండ్ సర్వేయర్ దీపిక మాట్లాడుతూ ఆదివాసి గిరిజన యువకులకు విద్య, వైద్యంతో అదనంగా బలం చేకూరుతుందని తెలిపారు. మంచి ఆరోగ్యం విద్య సౌకర్యంతోనే ఆదివాసి యువకులు అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉందన్నారు. తోటి వారు కష్టాలతో ఉన్నప్పుడు మనకు తోచినంత సహాయం చేయాలని ఆమె అన్నారు. ఎటపాక మండల కేంద్రంలో సర్వేయర్ గా ఉద్యోగం చేస్తున్న నేను స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అని ఆమె అన్నారు. అలాగే ఎవరైనా దాతలు గాని, స్వచ్ఛంద సేవా సంస్థలు మానవతా దృక్పథంతో ముందుకు రావాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ వర్మ కోదాడ, మాట్లాడుతూ.. ప్రజా శ్రేయస్సు కోసం స్వచ్ఛంద సేవ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని తెలిపారు. అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న వారిని అభినందించారు. నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమం దాతృ త్యానికి నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో ఉత్తమ సేవ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాటీ సతీష్ వర్మ, తన్వీన్ , చౌడ .శేఖర్, రాయబారాలు. విజయ్, నాచుపల్లి వెంకన్న ,నాగరాజు, కృష్ణవేణి, ఉమా, జీడిగుప్ప వాలంటీర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

నేడు స్టీల్‌ప్లాంట్ రిలే దీక్షకు ఏపీ బీఆర్ఎస్ పార్టీ చీఫ్ తోట చంద్రశేఖర్

విశాలాంధ్ర-కూర్మన్నపాలెం: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా 787 రోజులుగా జరుగుతున్న ఉద్యమానికి సంఘీభావం తెలియజేయటకు ఆంధ్రప్రదేశ్ బీఆర్ఎస్ పార్టీ చీఫ్ తోట చంద్రశేఖర్ ఈ నెల 10 సోమవారం ఉదయం 10 గంటలకు కూర్మన్నపాలెం జంక్షన్ వద్ద ఉన్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి వస్తున్నారు. కావున భారీ సంఖ్యలో ఉక్కు ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, ఉక్కు నిర్వాసితులు, మహిళలు తరలిరావాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కోరింది. ఈ కార్యక్రమానికి మనం అందరం కూడా ఎక్కువమంది హాజరైనట్లయితే బీఆర్ఎస్ పార్టీ మన వైజాగ్ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం తెలంగాణ శాసనసభలో మాట్లాడుతున్నారో, బిజెపి ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా నిలబడుతుందో అది ఇంకా ఎక్కువ ప్రయత్నం చేయడానికి దోహదపడుతుంది. అలాగే రేపటి ఈ మీటింగ్ కు హాజరయ్యే కార్మికుల సంఖ్యను బట్టి మన రాష్ట్రంలో ఉండే రాజకీయ పార్టీలు కూడా ఆలోచన చేసి వారి రాజకీయ అవసరాల కోసం మనకు ఇంకా ఎక్కువ మద్దతుగా నిలబడేందుకు కృషి చేస్తాయి.